ఎర్రగడ్డలో కార్పొరేటర్ సబీహ బేగం ఎన్నికల ప్రచారం



బీఆర్ఎస్‌కు ఓటు వేయమని మహిళను అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం సోమవారం ఎర్రగడ్డ డివిజన్‌లో పర్యటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నిమిత్తం బీఆర్ఎస్ తరఫున ఆమె ఎర్రగడ్డలోని కాలనీలలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. ప్రధానంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వానికే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగుల సత్యం, రామ్‌రెడ్డి, మహబూబ్, ఖాసిం, నరేష్, అక్బర్, మున్నా, యూనుస్, మౌనిక పాల్గొన్నారు.

నేడు కూకట్‌పల్లి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. కైత్లాపూర్ రోడ్డులోని లియో ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం తెలుసుకునేందుకు ఏఐసీసీ నుంచి అంజలి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీతో పాటు అనుబంధంగా ఉన్న యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా విభాగాలకు సంబంధించిన నాయకులు హాజరు కావాలన్నారు.

గాయత్రీనగర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం



సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ, మార్కెట్ కమిటీ సభ్యులు

అల్లాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ, మార్కెట్ కమిటీల సమావేశం సోమవారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని 60 ఫీట్ల రోడ్డులో ప్రతీ బుధవారం జరిగే కూరగాయల మార్కెట్టు, దాని మూలంగా 60 ఫీట్ల రోడ్డులో తలెత్తే సమస్యలు, వాటికి పరిష్కారం అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జితేంద్ర, రమేశ్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తుల గడువు 18 వరకు



అధికారులకు దరఖాస్తులను అందజేస్తున్న ఆశావహులు

బాలానగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా పరిధిలోని 118 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోందని బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ యాదయ్య తెలిపారు. ఈ నెల 18న సాయంత్రం 5 గంటలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగుస్తుందన్నారు. బాలానగర్‌లో 42(2 వైన్ షాపులు షెడ్యూల్డ్ కులాల వారికి), కుత్బుల్లాపూర్‌లో 47 (5 గౌడ, ఒకటి ఎస్టీ, ఒకటి షెడ్యూల్డ్ కులం వారికి), మేడ్చల్‌లో 29(6 గౌడ, 2 షెడ్యూల్డ్ కులాల వారికి) వైన్ షాపులు ఉన్నట్లు ఆయన వివరించారు. బాలానగర్‌లో 42 షాపులకు గాను 184 దరఖాస్తులు, మేడ్చల్ 29 దుకాణాలకు 94 దరఖాస్తులు, కుత్బుల్లాపూర్ 47 దుకాణాలకు 415 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. బాలానగర్‌లోని 42 షాపులకు గాను 36 దుకాణాలకు, కుత్బుల్లాపూర్ 47 దుకాణాలకు గాను 45 దుకాణాలకు, మేడ్చల్ 29 దుకాణాలకు గాను 27 దుకాణాలకు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. బాలానగర్‌లో 6 దుకాణాలు, కుత్బుల్లాపూర్‌లో 2 దుకాణాలు, మేడ్చల్‌లోని 2 దుకాణాలకు ఇప్పటి వరకు దరఖాస్తులు రాలేదని ఆయన వెల్లడించారు.

● శుభాకాంక్షలు



ఆర్టీసీ ఎండీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగిరెడ్డిని సోమవారం కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకుడు టి.ఆరోగ్యరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



గ్యార్మీ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు

గచ్చిబౌలి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్‌సెంటర్ కూరగాయల మార్కెట్‌లో గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో శాలువాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలను వైభవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సంవత్సరం లోపు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశంగౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, యూసఫ్, అక్బర్, ఉపాధ్యక్షుడు ఖాజా, ఆజాం, హాసీఫ్, సల్మాన్, శ్రీనివాస్, రాజు, లాలా, రవి, ప్రభాకర్‌రెడ్డి, షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

రాయదుర్గం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి 14 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన కటాయి రాములు(23) జీహెచ్‌ఎంసీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడిన అతడు శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో, రాయదుర్గం పోలీస్‌స్టేషన్, ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ద్విచక్రవాహనాలను దొంగిలించాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెయిఫిల్ జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా రాములు పట్టుబడ్డాడు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

పేరుకే సెంట్రల్ మీడియన్.. ఎక్కడి పనులు అక్కడే..!













కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్ చౌరస్తా నుంచి ఆరోఫేజ్ మీదుగా వసంతనగర్ వెళ్లే మార్గంలో సెంట్రల్ మీడియన్ ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం ప్రారంభమైన పనులు ఇప్పటికీ ఎక్కడి పనులు అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. అసంపూర్తి పనులతో పాటు మధ్యలో మట్టి నింపకపోవడంతో పనికిరాని వస్తువులు, చెత్తాచెదారం, విరిగిపోయిన కొమ్మలు పడేశారు. దీంతో అంధవికారంగా తయారైంది. ఇంకా వంద మీటర్ల పొడవు నిర్మించాల్సి ఉన్నా వదిలేయడంతో చిట్టడవిని తలపిస్తోంది. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ కేపీహెచ్‌బీ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులు దృష్టిసారించి అందంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి)

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

మియాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు సోమవారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై 186 మంది లబ్ధిదారులకు రూ.కోటి ఎనభై ఆరు లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వివాహం సమయంలో ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోం

కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



జనతానగర్ బస్తీలో నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మూసాపేటలో ఉన్న బస్తీ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఇబ్బందులు కలిగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని జనతానగర్ బస్తీలో కార్పొరేటర్ పర్యటించారు. వర్షాకాలంలోనూ లో ప్రెషర్‌తో నీళ్లు వస్తున్నాయని, కలుషిత నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్వయంగా పలు ఇళ్లలో సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది పనుల్లో అలసత్వం వహిస్తున్నారని తెలియడంతో వెంటనే ఏఎంహెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు 2,359 మంది

చిన్నారులకు చుక్కల మందు



ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో నివారణ మందు వేస్తున్న సిబ్బంది



రోడ్డుపై ఆడుకుంటున్న చిన్నారిని చుక్కల మందు వేసుకున్నావా అని ప్రేమతో అడుగుతున్న ఆరోగ్య కేంద్రం సిబ్బంది

బాలానగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రెండవ రోజు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కల మందు వేసుకోని చిన్నారులకు మందు వేశారు. రెండవ రోజు ఆరోగ్య కేంద్రం పరిధిలో 2,359 (ఓల్డుబోయినపల్లి 530) మంది చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తెలిపారు. ఓల్డుబోయినపల్లి అర్బన్ హెల్త్‌సెంటర్ పరిధిలో ఉన్న 13 సెంటర్లను 30 మంది సిబ్బంది విజిట్ చేసి చుక్కల మందు వేసుకోని చిన్నారులకు మందు వేసినట్లు తెలియజేశారు.

చిత్తారమ్మ బస్తీ లెక్క తేలింది..!

- డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయంలో సొసైటీ అధికారుల తనిఖీలు
- హెచ్‌ఆర్‌సీకి ఇచ్చిన ఫిర్యాదుతో స్పందించిన కలెక్టర్
- లెక్కా పత్రాలు ఇవ్వకుంటే చర్యలు తప్పవని అసోసియేషన్ సభ్యులకు హెచ్చరిక



బస్తీ అసోసియేషన్ సభ్యులు, నివాసితులతో మేడ్చల్ కో ఆపరేటివ్ సొసైటీ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి



చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం

బాలానగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): బాలానగర్ చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంను మేడ్చల్ జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ అధికారులు సోమవారం సందర్శించి బస్తీలో అసోసియేషన్, సొసైటీకి సంబంధించిన లెక్కలు, బిల్లులు, వాటి వివరాలపై తనిఖీ నిర్వహించారు. బస్తీకి చెందిన బస్తీ సంక్షేమ సంఘం ముసుగులో అవకతవకలు జరుగుతున్నాయని వాటిని వెలికి తీసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కొందరు నివాసితులు ఆగస్టు 5, హ్యూమన్‌రైట్స్, మేడ్చల్ జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన హెచ్‌ఆర్‌సీ చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద జరిగిన అక్రమాల లెక్కలేవో తేల్చాలని కలెక్టర్‌కు సూచించడంతో ఆయన ఆదేశాల మేరకు జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి సిబ్బందితో కలిసి బస్తీని సందర్శించారు. బస్తీ డబల్ బెడ్రూం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శాఖయ్య, జనరల్ సెక్రెటరీ సామ్యూల్ తదితర సభ్యులను, నివాసితులను పిలిపించి అసోసియేషన్ లెక్క పత్రాలు, ఖర్చుల రసీదులు, జీఎస్టీ బిల్లులను చూపించాలని సభ్యులను నిలదీశారు.

చిత్తారమ్మబస్తీలో డబుల్ బెడ్రూంల లెక్క.

చిత్తారమ్మ బస్తీలో 9 అంతస్తులలో 108 ఫ్లాట్లను నిర్మించారు. వీటిలో 99 ఫ్లాట్లు లబ్ధి దారులకు అందజేశారు. కేటాయించిన 7 ఫ్లాట్ల లబ్ధి దారులకు వివాహ అనంతరం ఫ్లాట్లు అప్పచెప్పాలని అధికారులు నిర్ణయించారు. తొమ్మిదవ అంతస్థులో మిగిలిన 910, 912 రెండు ఫ్లాట్లను బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వాలని ఓ ప్రజాప్రతినిధి ద్వారా కలెక్టర్‌కు ప్రపోజల్స్ కూడా వెళ్లాయి. స్థానికులు అడ్డుకోవడంతో 910 ఫ్లాటు మరమ్మతులు నిలిచి పోయినా.. మిగిలిన 912వ ఫ్లాటును అసోసియేషన్ సభ్యులు గుట్టు చప్పుడు కాకుండా బాలానగర్‌కు చెందిన ఓ కార్యకర్తకు ఇచ్చి అతని నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్నట్లు నివాసితులు హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. డబల్ బెడ్రూం ఇండ్ల వద్ద అభివృద్ధి కోసం చేసిన ఖర్చుల వివరాలను వెంటనే తమకు అందజేయాలని, లేకుంటే చర్యలు తప్పవని డీసీవో వెంకట్‌రెడ్డి అసోసియేషన్ సభ్యులను హెచ్చరించారు. దీంతో రెండు మూడు రోజులు గడువు ఇస్తే పత్రాలను అందజేస్తామని సభ్యులు అధికారులకు హామీ ఇచ్చారు.

శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్



స్వామివారి దర్శనం అనంతరం ఆవుల రవీందర్‌రెడ్డితో బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తనతో పాటు డివిజన్ నాయకులు స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన చెప్పారు.

టపాసుల దుకాణాలకు ఆన్‌లైన్‌లోనే అనుమతులు

● కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా కూకట్‌పల్లి పరిధిలో క్రాకర్స్ దుకాణాలు ఏర్పాటు చేయలనుకున్నవారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి తెలిపారు. టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు నేరుగా పోలీస్‌స్టేషన్‌లో కాకుండా తప్పనిసరిగా సైబరాబాద్ పోలీస్ పోర్టల్‌లో సంబంధిత పత్రాలతో అనుమతులు పొందాలన్నారు. దరఖాస్తు చేయడంతో ఇబ్బందులు ఎదురైతే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు.

ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు

జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలను ముమ్మురం చేశామన్నారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, కూకట్‌పల్లి పరిధిలో ఉదయం ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, పరిష్కారంపై దృష్టి సారించామన్నారు. రోడ్లపై ఇష్టానుసారంగా పెడుతున్న తోపుడు బండ్లు, ట్రాలీ ఆటోలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే ఉరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

వరద నీటి కాల్వ పనుల పరిశీలన



వరద నీటి కాల్వ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వరద ముంపు నుంచి ప్రజలను కాపాడేందుకు వరద నీటి కాల్వలు నిర్మిస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డు ఆఫీస్ వద్ద రూ.32లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాల్వ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వరదనీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌రెడ్డి, లింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

'ఓటు చోరీ'పై కాంగ్రెస్ సంతకాల సేకరణ

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఓటు చోరీపై వివేకానందనగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగరాణి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ హాజరై ఇంటింటికి వెళ్లి బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి ఏ విధంగా పాల్పడుతుందో వివరించి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకయ్య, సంపంగి యాదిగిరి, వినోద్, షాలిని, జితేందర్, స్వప్న, అంబిక తదితరులు పాల్గొన్నారు.



కాశింతో సంఘం సభ్యులు

ప్రొ. కాశీంను కలిసిన 'పట్నంలో పాలమూరు బిడ్డలు' సంక్షేమ సంఘం సభ్యులు

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విప్లవ కవి, సాహిత్య విమర్శకుడు ప్రొఫెసర్ చింతకింది కాశీంను పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, సభ్యులు బంగారయ్య, తలారి సాయి. గోపాస్ చంద్రశేఖర్, లోకేష్‌రెడ్డి, ఆనంద్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 12 ఫిర్యాదులు



ప్రజల సమస్యలు వింటున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జడ్సీ అపూర్వ్ చౌహాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, వెటర్నరీ, హెల్త్, యూబీడీ విభాగాలకు సంబంధించి 12 ఫిర్యాదులు అందాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్న జడ్సీ త్వరితగతిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి

మియాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): తరవిందో కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసివినతి పత్రం అందజేశారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ దీపాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బస్టాప్ ప్రారంభం

రాయదుర్గం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి తండాలో కొత్తగా నిర్మించిన బస్టాప్‌ను కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్టాప్ ఏర్పాటుతో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హనుమంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మియాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు సోమవారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై 186 మంది లబ్ధిదారులకు రూ.కోటి ఎనభై ఆరు లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వివాహం సమయంలో ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వరద నీటి కాల్వ పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వరద ముంపు నుంచి ప్రజలను కాపాడేందుకు వరద నీటి కాల్వలు నిర్మిస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డు ఆఫీస్ వద్ద రూ.32లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వరద నీటి కాల్వ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు

గచ్చిబౌలి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్‌సెంటర్ కూరగాయల మార్కెట్‌లో గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో శాలువాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలను వైభవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సంవత్సరం లోపు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశంగౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, యూసఫ్, అక్బర్, ఉపాధ్యక్షుడు ఖాజా, ఆజాం, హసీఫ్, సల్మాన్, శ్రీనివాస్, రాజు, లాలా, రవి, ప్రభాకర్‌రెడ్డి, షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

రాయదుర్గం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి 14 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన కటాయి రాములు(23) జీహెచ్‌ఎంసీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడిన అతడు శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో, రాయదుర్గం పోలీస్‌స్టేషన్, ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ద్విచక్రవాహనాలను దొంగిలించాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెయిఫిల్ జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా రాములు పట్టుబడ్డాడు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

'బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకోం'

గచ్చిబౌలి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, బీసీలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి బీసీ నాయకులు అన్నారు. కొండాపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు భేరి రామచంద్రయాదవ్ మాట్లాడుతూ.. ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని, కార్యక్రమంలో అన్ని బీసీ కులాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏళ్ల తరబడి బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికైనా బీసీలందరూ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ కౌన్సిలర్ రామస్వామియాదవ్, డాక్టర్ అరుణ్‌కుమార్, ఒంగోరు శ్రీనివాస్‌యాదవ్, రమేష్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో డీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

స్టీల్ బ్రిడ్జి పనులను పూర్తిచేయాలి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో నిలిచిపోయిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని బీజేపీ నాయకులు కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో ఉప కమిషనర్ నర్సింహను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా పాటిగడ్డలో ఆక్రమణకు గురవుతున్న పార్కును హైడ్రా అధికారుల సహకారంతో పరిరక్షించామని, సదరు పార్కును శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మరో వినతిపత్రంలో కోరారు. స్పందించిన ఉప కమిషనర్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జైశంకర్‌గౌడ్, పులి బలరాం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వివి.ధ సమస్యలను పరిష్కరించాలని మరో 4 దరఖాస్తులు వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో షిరిడిహిల్స్‌లో సీసీ రోడ్డు వేయించాలని ఒక దరఖాస్తు మాత్రమే వచ్చిందని ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు.

ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న పెద్దబుద్దుల సతీష్ సాగర్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నగర సంఘం రాష్ట్రస్థాయి విద్యార్థుల ప్రతిభ పురస్కార మహోత్సవాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దబుద్దుల సతీష్ సాగర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపల్‌లోని సగర సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన ఆ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్ మాట్లాడారు. తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే రాష్ట్రస్థాయి సగర విద్యార్థుల ప్రతిభ పురస్కారాల మహోత్సవం ఈనెల 29న రవీంద్ర భారతి ప్రాంగణంలో నిర్వహించనున్నారు. పురస్కారాలకు పదో తరగతి నుంచి ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, బీకాం, బీఎస్సీ, ఎంబీబీఎస్, ఎండీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారిని ఆయా కోర్సుల్లో వచ్చిన మార్కులు లేదా గ్రేడ్‌ను బట్టి ఎంపిక చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 7671038992లో సంప్రదించాలని కోరారు.

పోలీసులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేయించుకుంటున్న పోలీస్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) : పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పోలీస్ కంటి ఆస్పత్రి సూపర్ స్పెషాలిటీ ఐకేర్ కొంపల్లి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కంటి పరీక్షలు చేయించుకున్న పోలీసులకు వైద్యులు పిఎస్ఆర్ మూర్తి, గౌతమి కంటి పరీక్షలు నిర్వహించి, వారికి కంటి అద్దాలను తీసుకోవాలని సూచించారు. సుమారు 100 మంది పేట్‌బషీరాబాద్ పోలీసులు కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అలయ్.. బలయ్‌తోనే మాదిగల ఐక్యత : ఐలయ్య

షాపూర్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): అలయ్.. బలయ్ మాదిగల ఐక్యత చాటి చెబుతుందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమందరం ఐక్యంగా పోరాడాలని అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. సోమవారం సూరారం గ్రామం ప్రధాన రహదారిలో గల వీఐపీ ఫంక్షన్‌హాల్‌లో మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో అలయ్.. బలయ్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఐలయ్యగౌడ్ మాట్లాడుతూ సమాజానికి అలయ్.. బలయ్ పరిచయం చేసింది ఆది జాంబవంతుడు మన మాదిగ బిడ్డ అన్నారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు బదాల అమర్‌బాబు, కూకట్‌పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, దళిత నాయకులు బి.సంజీవరావు, దళిత నాయకులు జాను, విజయ్ భాస్కర్, గట్టు అశోక్, ప్రజా కళాకారుడు రాహుల్, అంజి, దళిత మహిళలు పాల్గొని ఆత్మీయతతో అలయ్.. బలయ్ జరుపుకున్నారు.

'ఓటు చోరీ'పై కాంగ్రెస్ సంతకాల సేకరణ



ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఓటు చోరీపై వివేకానంద నగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగరాణి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ హాజరై ఇంటింటికి వెళ్లి బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి ఏ విధంగా పాల్పడుతుందో వివరించి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకయ్య, సంపంగి యాదిగిరి, వినోద్, షాలిని, జితేందర్, స్వప్న, అంబిక తదితరులు పాల్గొన్నారు.

ప్రొ. కాశీంను కలిసిన 'పట్నంలో పాలమూరు బిడ్డలు' సంక్షేమ సంఘం సభ్యులు



కాశీంతో సంఘం సభ్యులు

హైదర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విప్లవ కవి, సాహిత్య విమర్శకుడు ప్రొఫెసర్ చింతకింది కాశీంను పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, సభ్యులు బంగారయ్య, తలారి సాయి. గోపాస్ చంద్రశేఖర్, లోకేష్‌రెడ్డి, ఆనంద్, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు

గచ్చిబౌలి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్‌సెంటర్ కూరగాయల మార్కెట్‌లో గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో శాలువాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలను వైభవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సంవత్సరం లోపు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశంగౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, యూసఫ్, అక్బర్, ఉపాధ్యక్షుడు ఖాజా, ఆజాం, హనీఫ్, సల్మాన్, శ్రీనివాస్, రాజు, లాలా, రవి, ప్రభాకర్‌రెడ్డి, షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై నజర్!

- దుండిగల్ మున్సిపాలిటీలో అనుమతులకు మించి నిర్మాణాలపై నడుం బిగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- మల్లంపేట, గాగిళ్లాపూర్‌లో నాలుగు స్లాబ్‌లకు రంధ్రాలు
- అడ్డుకుంటే కేసులు పెడ్తాం: అధికారి సంజన



గాగిళ్లాపూర్‌లో దగ్గర ఉండి స్లాబ్‌కు బొక్కలు వేయిస్తున్న సిబ్బంది



మల్లంపేట్ కేపీఆర్ లే అవుట్‌లో ఓ భవనానికి ఇలా



గాగిళ్లాపూర్‌లో స్లాబ్‌కు రంధ్రం వేయించిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

దుండిగల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎట్టకేలకు నడుం బిగించారు. మున్సిపల్ పరిధిలో మల్లంపేట్, దొమ్మరపోచంపల్లి, బౌరంపేట్, గాగిళ్లాపూర్ వంటి పలు ప్రాంతాల్లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు కొన్ని నెలలుగా విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారి సంజన మూడు మున్సిపాలిటీలకు ఇన్‌చార్జీగా కొనసాగడం, పూర్తిగా టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై భారం వదలడం వంటి సమస్యలతో ఈ అనుమతులకు మించిన నిర్మాణాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. ఈ విషయాన్ని కొందరు.. అధికారులకు ఫిర్యాదు చేస్తూనే వస్తున్నారు. కానీ అధికార పార్టీ నాయకులు అన్ని గ్రామాల్లో ఎవరికి వారే అధికారులు చేపట్టే కూల్చి వేతలను అడ్డుకుంటున్నారు. ఈ ప్రాంత నాయకుల పైరవీలు కాకుండా ఇతర జిల్లాల్లో ఉన్న అధికార పార్టీ నాయకులతో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఫోన్‌లు చేయించి కూల్చి వేతలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారు. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్నా టౌన్ ప్లానింగ్ టీపీఓ సంజన సోమవారం ఎవరి ఫోన్‌లను లెక్క చెయ్యకుండా, గాగిళ్లాపూర్, మల్లంపేట గ్రామాల్లో 4 నిర్మాణాల స్లాబ్‌లకు రెండు ట్రాక్టర్స్ బ్రేకర్స్‌తో బొక్కలు కొట్టించారు. ఈ కూల్చి వేతల విషయాన్ని ఆమె ఎప్పటికి అప్పుడు సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకుంటూ, ఎవ్వరు ఫోన్‌లు చేసినా లెక్క చెయ్యవద్దని, టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, అనుమతులకు మించిన 4 నిర్మాణాల స్లాబులకు రంధ్రాలు వేయించారు. ఎవరూ తమపై ఒత్తిడి తీసుకు వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎవ్వరైనా అడ్డువస్తే ఇక నుంచి తప్పని సరిగా కేసులు నమోదు చేయిస్తామని టీపీఓ హెచ్చరించారు.

ఓటు హక్కు ఒక శక్తి.. ఆపడం ఎవరి తరమూ కాదు

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



సమావేశానికి హాజరైన ప్రజలు



ఓటు చోరీ సంతక ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు

గాజులరామారం, అక్టోబరు13 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి. ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం గ్రామం సత్యగౌరి కన్వెషన్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల నుంచి ఓటుచోరీ సంతక ప్రచార సమావేశం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రయత్నాలను రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో ఓటరు జాబితాలో ఉంటున్న ఓట్లు అవకతవకలను సరి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేగంగా వచ్చి కారును ఢీకొన్న ద్విచక్రవాహనం ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



మృతుడు సాయి కుమార్ (ఫైల్)

గాజులరామారం, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వెళుతున్న కారును ద్విచక్ర వాహన దారుడు వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సూరారం సీఐ సుధీర్ కృష్ణ వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చెందిన సాయి కుమార్ (32)కుటుంబ సభ్యులతో కలిసి ఐదేళ్ల కిందట నగరానికి వచ్చి గాజులరామారం గ్రామంలో నివాసం ఉంటూ, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం మైసమ్మగూడలో ఉంటున్న బావమరిది అజయ్ వద్దకు సాయికుమార్ వెళ్లి ఇద్దరూ కలిసి గాజులరామారం వస్తున్నారు. అయితే అజయ్ తన స్నేహితుడి ద్విచక్ర వాహనాన్ని తీసుకొని గాజులరామారం వచ్చే క్రమంలో మార్గ మధ్యంలో సూరారం ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే రోడ్డు పై వెళుతున్న కారును వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న సాయికుమార్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చొన్న అజయ్‌ని సమీపంలో ఉన్న మల్లారెడ్డి ఆస్పత్రిలో చేర్పించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన సాయికుమార్‌ను గాంధీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు పరిశ్రమ యజమాని మృతి



శ్రీధర్ (ఫైల్)

దుండిగల్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ఓ పరిశ్రమలో యజమానిపై మిషన్ పడడం తో మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. చింతల్ గురుమూర్తినగర్‌కు చెందిన సిరిగారి శ్రీధర్ (43) దంపతులకు ఇద్దరు పిల్లలు. శ్రీధర్ దుండిగల్ బహదూర్‌పల్లిలోని టెక్ మహేందర్‌కు ఎదురుగా ఆదిత్య ప్లాస్టిక్ పరిశ్రమ నిర్వహిస్తున్నారు. సోమవారం పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు ఆటోలో ప్లాస్టిక్‌ను వేస్తుండగా మిషన్ ఆగి పోయింది. మిషన్‌కు శ్రీధర్ మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా మిషన్ ఆయనపై పడింది. తీవ్ర గాయాలైన ఆయనను సూరారం మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందు తూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వేద పండితులు హైందవి రవిచంద్ర శర్మ

విజయ్ యాత్రను విజయవంతం చేయాలి

పేటబషీరాబాద్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): లోక కళ్యాణార్థం తలపెట్టిన ధర్మ విజయ్ యాత్రను విజయవంతం చేయాలని వేదపండితులు రాచర్ల హైందవి రవిచంద్ర శర్మ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 17న ఎన్‌సీఎల్ నార్త్‌లో శ్రీ భారతీ తీర్థ మహా స్వామి అనుగ్రహ ఆశీస్సులతో జద్గురువులు శ్రీ విధుశేఖర భారత స్వామి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గాదేవి సేవా సమితి సభ ప్రాంగణంలో జరుగుతుందని, స్వామి వారి రాకతో ధర్మ విజయ యాత్ర ఉంటుందని, స్వామి వారికి వివిధ కళాకారుల నృత్యంతో స్వాగతం పలకడం ఉంటుందన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు చతుర్వేధ సదస్సు, వేద స్వస్తి కార్యక్రమాలతో ప్రారంభమై, స్వామి వారి పాదక పూజ దర్శనం ఉంటుందని తెలియ జేశారు. ఈ పూజా కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరవ్వడం జరుగుతుందని, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తూ, సుమారు 9ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతీ ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో వెలగని వీధి దీపాలు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ పారిశ్రామిక వాడల్లో చాలా వరకు వీధి దీపాలు వెలగడం లేదు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ వీధుల్లో రహదారుల్లో గుంతలుపడి ద్విచక్ర వాహనదారులు గాయాలపాలవున్నారు. వివిధ పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు విధులు ముగించుకొని ఇంటికి వెళ్లాలన్నా, రహదారిలో చిమ్మ చీకటి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి పారిశ్రామిక వాడలో వీధి దీపాలను వెలిగేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు.

ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ పునఃప్రారంభించాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నిలిచిపోయిన ఆధార్‌కార్డ్ ఎన్‌రోల్‌మెంట్ అప్‌డేట్‌ను తిరిగి పునఃప్రారంభించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా యూఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ సోమవారం ఓ ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే ముందు వారి పూర్తి వివరాల ను ఆధార్ కార్డు ద్వారా ఎంటర్‌చేసి ఆఫర్‌యాప్ ద్వారా సబ్‌మిట్ చేయాల్సి ఉండగా, ఆధార్ కార్డులలో పలు మార్పుల అప్‌డేట్స్ పెండింగ్ ఉండడం ద్వారా సబ్మిషన్‌లో మ్యాచ్ కాకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఆధార్ సెంటర్లలో అప్‌డేట్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే రిజెక్ట్ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికి హైదరాబాద్ ఆధార్ ప్రధాన కేంద్రంలో గెజిట్ ద్వారా సబ్మిషన్ చేసినప్పటికి అప్‌డేట్ స్టేటస్ ప్రాసెసింగ్‌లోనే ఉండడం, అందరిని మరింత ఆందోళనలకు గురిచేస్తుంది. ప్రభుత్వం స్పందించి అప్‌డేట్ ప్రక్రియను పునరుద్ధరించాలని కోరారు.

రహదారిపైనే చెట్టు కొమ్మలు?



రహదారిపై వేసిన చెట్టు కొమ్మలు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు వారంలో మూడు రోజులు బస్తీ బాట చేపడుతున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్రాచౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఇటీవల విద్యుత్ లైన్‌లకు చెట్టు కొమ్మలు తగులు తుండడంతో అధికారులు కొట్టి వేయించారు.. కానీ వాటిని తీసి వేయకుండా రహదారిలో అలానే ఉంచడంతో బస్తీబాట నిర్వహించినప్పుడైనా అధికారులకు ఈ కొమ్మలు కనిపించడం లేదా? అని పలువురు పాదచారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి రహదారిపై వేసిన చెట్టు కొమ్మలను తీసి వేయాలని పలువురు కోరుతున్నారు.



జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాలు

రాకేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యావత్ భారత్‌దేశంపై జరిగినట్లేనని డాక్టర్ జేబి. రాజు అన్నారు. సోమవారం ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన, దళిత సంఘం, ఇతర దళిత సంఘాల ఎస్సీ ఎస్టీ, బీసీ. మైనారిటీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై బూటుతో భౌతిక దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. ఈ ఉద్యమాన్ని ఇక్కడితో ఆపకుండా అన్ని జిల్లాలలో ప్రజలను కదిలించాలని నాయకులు, మేధావులు, దళిత సంఘా ల నాయకులు ముందుకు వచ్చి జస్టిస్ గవాయ్‌కి న్యాయం జరిగే వరకు ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేనా అధ్యక్షుడు డాక్టర్ అవిజే జేమ్స్, ఆల్ ఇండియా దళిత సేనా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ జహంగీర్ హుస్సేన్, ఆల్ ఇండియా రాష్ట్ర జంటనగరాల అధ్యక్షుడు సయ్యద్ ఉస్మాన్, హుస్సేన్, జాఫర్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

వారు ఆడిందే ఆట..!

- మధ్యలోనే పనులు ఆపి కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతోనే సాగుతున్న ఆగడాలు
- బాపునగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్లతో ప్రజల అవస్థలు



బాపునగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డుపై నిలిచిన మురుగునీరు



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో లీకవుతున్న డ్రైనేజీ నీరు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. ఏ కాలనీ, బస్తీలో చూసినా కాంట్రాక్టర్ల ఆగడాలకు అడ్డూ.. అదుపూ లేకుండా పోతోంది. పనులు నత్తకనడకన అవుతుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని బాపునగర్ శివాలయం నుంచి పద్మానగర్ ఫేజ్-2 వైపు వెళ్లేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో సీసీ రోడ్డు వేశారు. అయితే వరదలు, డ్రైనేజీ పనుల నేపథ్యంలో రోడ్డంతా శిథిలమై ఇబ్బందులకు గురయ్యేవారు. స్థానికుల విన్నపాల మేరకు అధికారులు సుమారు రూ.20 లక్షల నిధులను మంజూరు చేయించి రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు పెకిలించగా డ్రైనేజీ పైప్‌లైన్ పాడైపోయింది. దీంతో మురుగునీరంతా లీకవుతూ రోడ్డుపైనే పారుతుంది. 15 రోజులు కావస్తున్నా.. పెకిలించి పనులు చేస్తున్నట్లు ఊరించి వెళ్లిన కాంట్రాక్టర్‌పై, పట్టించుకోని అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగు రోడ్డుపై నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీలను అరికట్టడంతో పాటు సీసీ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

పూర్తి చేయిస్తాం.. డీసీ

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందుంటామన్నారు. నిలిచిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేయించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



బీటీ రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఫీటులోతు గుంత

అదుపు తప్పితే.. అంతే

కుత్బుల్లాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి ఐడీపీఎల్ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద సైడ్ బర్మ్ సరిగా వేయించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్డులో బీటీ రోడ్డు పక్కన ఫీటు లోతు గుంత ఉండడంతో రాత్రుల్లో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, మరమ్మతులు చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.